


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 96 | సోమవారం 7-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..





## రమణీయం.. రాములోరి కళ్యాణం

**భద్రాచలంలో వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం**

**ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు**

**నేడు శ్రీరామ మహాపట్టాభిషేకం వస్త్రాలు సమర్పించనున్న గవర్నర్**

**తొలి సమయం భద్రాచలం, ఏప్రిల్ 6:** భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రామ నామ జపంతో భక్తులు పరవశించిపోతుండగా.. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళాశాసనం, అభిషేకం చేశారు. తదుపరి ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఉదయం 9.45 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ ఊరేగింపుగా మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తీసుకొచ్చారు. స్వర్ణ సింహాసనంపై స్వామివారిని, అమ్మవారిని ఆసీనులను చేశారు. కళ్యాణం సందర్భంగా భక్తరామదాసు చేయించిన నగలను వధూవరులకు ధరింపజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్‌రెడ్డి తొలిసారి సతీసమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రేవంత్‌రెడ్డి, ఆయన సతీమణి గీత ఉదయం 11.33 గంటలకు రామాలయానికి చేరుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. పూజల తర్వాత సీఎం దంపతులు 11.45 గంటలకు మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ జీలకర్రబెల్లం సమయంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామయ్యకు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నం సమీపించగానే వేద పండితులు ఉత్సవమూర్తుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మూడు సూత్రాలతో కన్నుల పండువగా మాంగళ్య ధారణ నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి తిలకించారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. టీటీడీ తరఫున చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీసీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

## నేడు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్, మార్చి 6:** పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇటీవల ఎన్నికైన అభ్యర్థులు సోమవారం ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. సోమవారం శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వీరితో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఆ భూములను హెచ్‌సీయూకే ఇవ్వాలి

**మీనాక్షీ నటరాజన్‌కు విద్యార్థుల వినతి**

**కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై.. అధ్యాపకులు, విద్యార్థులతో మీనాక్షి భేటీ**

**ప్రొఫెసర్లు, ఎన్జీవో ప్రతినిధులతోనూ సమావేశం.. అభిప్రాయ సేకరణ**

**తొలి సమయంహైదరాబాద్, ఏప్రిల్ 6:** కంచ గచ్చిబౌలి భూములను హెచ్‌సీయూకే రిజిస్టర్ చేయించాలని ఆ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను కోరారు. మొత్తం భూమిని వర్సిటీకి రిజిస్టర్ చేయడమే కాకుండా.. బయోడైవర్సిటీ హెరిటేజ్ జోన్‌గా ప్రకటించేలా చూడాలన్నారు. ఆదివారం మీనాక్షి.. గచ్చిబౌలి స్టేడియంలో హెచ్‌సీయూ అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశమయ్యారు. కంచ గచ్చిబౌలి భూ ముల వివాదంపై వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ భూ ముల వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో.. దీని పై నిజనిర్ధారణకు అభిప్రాయ సేకరణ చేపట్టాలని మీనాక్షి నటరాజన్‌కు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించినట్లు తెలుస్తోంది. రాహుల్ సూచన మేరకే శనివారం హైదరాబాద్‌కు వచ్చిన మీనాక్షి.. నేరుగా సచివాలయానికి వెళ్లి గచ్చిబౌలి భూములపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని కలిసి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. ఆదివారం హెచ్‌సీయూ అధ్యాపకులు, విద్యార్థులతోపాటు కాంగ్రెస్ నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధుల నుంచి కూడా ఆమె సమాచారం సేకరించినట్లు తెలిసింది.



సోమవారమూ అభిప్రాయాలు సేకరించి.. సాయంత్రం అ హ్మదాబాద్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో అహ్మదాబాద్‌లో ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశం, సీడబ్ల్యూసీ భేటీ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా, కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై హైదరాబాద్‌లో సేకరించిన అభిప్రాయాలపై నివేదికను అహ్మదాబాద్‌లో రాహుల్‌గాంధీకి మీనా క్షీ నటరాజన్ ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. ఆ నివేదికను పరిశీలించి.. రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐసీసీ నాయకత్వం దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## " కొత్త మేడెపల్లి ఆదివాసీ కోయల జీవితాలు" ల్లో చీకటి తొలిగే దెప్పుడు..

**బడి,రోడ్లు, విద్యుత్, తాగునీరు లేకుండానే 25 ఏళ్ళుగా పోడు వ్యవసాయం పైనే ఆధారపడి, దైన్యంగా బ్రతుకుతున్న ఆదివాసి (కోయ) ప్రకృతి బిడ్డలు**



**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ ఏప్రిల్ 6**

"స్వాతంత్ర్యం వొచ్చి ఏడు దశాబ్దాలు దాటింది, దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా వందే భారత్ వేగంతో పరుగెడుతోంది, చంద్రమండలం పైన మనిషి జీవించగలడు అని నిరూపించుకునే ప్రయత్నాలు జరుగతున్న ఈ రోజుల్లో కనీస మౌలిక సదుపాయాలైన కరెంటు,రోడ్లు, బడి,వైద్యం లేకుండా పొద్దుగుంకితే మనిషికి మనిషికి కానరాని అందకారం బందురమైపోతున్న దైన్య బ్రతుకులు, పోడువ్యవసాయాన్నే నమ్ముకొని గత 25సంవత్సరాలనుండి పొట్ట పోసుకుంటూ ప్రాణాలు కాపాడుకుంటున్నారు. వాళ్ళ సంతతి మొత్తంగా విద్యా బుద్దులకు నోచుకోకుండా చెట్టు పుట్టలే ఆటలు పాటలు గా నిత్యజీవితంగా వారి భవిష్యత్తును గాలికి వొదిలేస్తున్నారు, పంచాభూతాలే ఆస్తులుగా బ్రతుకుతున్న ఆది వాసి (కోయ )అడవి బిడ్డల ఆత్మ ఘోషను శ్రీరామనవమి శ్రీరామ కళ్యాణ మహోత్సవ కన్నుల పండుగ రోజున తడిమి, తట్టి చూసారు ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త, కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ, నీరజ (రసాయన శాస్త్ర అధ్యాపకురాలు) దంపతులు. తోటి ఆదివాసీ తెగల బ్రతుకుల్లో ప్రభుత్వం వెలుగులు నింపేది ఎప్పుడో!జాతి పేరుతో చట్టసభల్లో ఉన్న నాయకులు ఎప్పుడు ఈ సమస్యలను పాలకులతో ప్రస్తావిస్తారు అని, ప్రశ్నిస్తున్నారు..నూటికో కోటికో ఎక్కడో ఒక్కరు పుడుతారు పుణ్యాత్ములు అన్నట్లు,రామకృష్ణ నీరజ లకు తోడైయ్యారు మరో ఇద్దరు లెక్చరర్ విజయ లక్ష్మి, కె ఎస్ రమారావులు వీరంతా ఖమ్మం జిల్లా కేంద్రం లోని నయాబజార్ జూనియర్ కాలేజీ లో లెక్చరర్ లుగా మహోన్నత వ్యక్తిత్వన్ని సంతరించు కున్న వారుగా గమనార్హం ఆగూడానికి సేవా దివిటీలై వారిదైన శక్తి మేరకు స్పందిస్తున్నారు. వెలుగులు పంచుతున్నారు..

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం

కొత్తమేడెపెల్లి ఆదివాసీ గూడెం పై ప్రత్యేక కధనం..

చుంచు రామకృష్ణ వివరాలు ఆయన

అంతర్ మదనాన్ని అనుసరించి ఈ కధనం సాగుతోంది..."

2 లో..

## సచివాలయంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ సమీక్షనా

**మంత్రివర్గ విస్తరణలో ఏఐసీసీదే నిర్ణయమా**

**తెలంగాణలో పాలనను భ్రష్టు పట్టించారు**

**ఎంఐఎంకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్**



**తొలి సమయం, కరీంనగర్, ఏప్రిల్ 6:** సచివాలయంలో మంత్రుల కమిటీతో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేయడమేంటని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంజయ్ మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రబ్బర్ స్టాంపులా మారారన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధి కారమని, కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడం.. సచివాలయంలో కాంగ్రెస్ నేత సమీక్ష చేయడం, హెచ్‌సీయూ భూముల వ్యవహారం వంటివి తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిసను గెలిపించాలనుకుంటున్నాయని ఆరోపించారు. దేశద్రోహ ఎంఐఎం, దేశభక్త బీజేపీ మధ్య హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని చెప్పారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏనాడో కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. కేంద్రం సంక్షేమ పథకాలను తెలంగాణలో పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. సన్నబియ్యం పథకానికి కేంద్రం రూ.37 ఇస్తుంటే రాష్ట్రం రూ.పది మాత్రమే భరిస్తోందని చెప్పారు. అలాంటప్పుడు రేషన్ షాపుల వద్ద మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదని సంజయ్ ప్రశ్నించారు.

## “ కొత్త మేడెపల్లి ఆదివాసీ కోయల జీవితాలు” లో

# చీకటి తొలిగే దెప్పుడు..

**బడి,రోడ్లు, విద్యుత్, తాగునీరు లేకుండానే 25 ఏళ్ళుగా పోడు వ్యవసాయం పైనే ఆధారపడి, దైన్యంగా బ్రతుకుతున్న ఆదివాసి (కోయ) ప్రకృతి బిడ్డలు**



“స్వాతంత్ర్యం వొచ్చి ఏడు దశాబ్దాలు దాటింది, దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా వందే భారత్ వేగంతో పరుగెడుతోంది, చంద్రమండలం పైన మనిషి జీవించగలడు అని నిరూపించుకునే ప్రయత్నాలు జరుగతున్న ఈ రోజుల్లో కనీస మౌలిక సదుపాయాలైన కరెంటు,రోడ్లు, బడి,వైద్యం లేకుండా పొద్దుగుంకితే మనిషికి మనిషికి కానరాని అందకారం బందురమైపోతున్న దైన్య బ్రతుకులు, పోడువ్యవసాయాన్నే నమ్ముకొని గత 25సంవత్సరాలనుండి పొట్ట పోసుకుంటూ ప్రాణాలు కాపాడుకుంటున్నారు. వాళ్ళ సంతతి మొత్తంగా విద్యా బుద్ధులకు నోచుకోకుండా చెట్టు పుట్టలే ఆటలు పాటలు గా నిత్యజీవితంగా వారి భవిష్యత్తును గాలికి వొదిలేస్తున్నారు, పంచాభూతాలే ఆస్తులుగా బ్రతుకుతున్న ఆది వాసి (కోయ )అడవి బిడ్డల ఆత్మ ఘోషను శ్రీరామనవమి శ్రీరామ కళ్యాణ మహోత్సవ కన్నుల పండుగ రోజున తడిమి, తట్టి చూసారు ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త, కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ, నీరజ (రసాయన శాస్త్ర అధ్యాపకురాలు) దంపతులు. తోటి ఆదివాసీ తెగల బ్రతుకుల్లో ప్రభుత్వం వెలుగులు నింపేది ఎప్పుడో!జాతి పేరుతో చట్టసభల్లో ఉన్న నాయకులు ఎప్పుడు ఈ సమస్యలను పాలకులతో ప్రస్తావిస్తారు అని, ప్రశ్నిస్తున్నారు..నూటికో కోటికో ఎక్కడో ఒక్కరు పుడుతారు పుణ్యాత్ములు అన్నట్లు,రామకృష్ణ నీరజ లకు తోడైయ్యారు మరో ఇద్దరు లెక్చరర్ విజయ లక్ష్మి, కె ఎస్ రమారావులు వీరంతా ఖమ్మం జిల్లా కేంద్రం లోని నయాబజార్ జూనియర్ కాలేజీ లో లెక్చరర్ లుగా మహోన్నత వ్యక్తిత్వన్ని సంతరించు కున్న వారుగా గమనార్హం ఆగూడానికి సేవా దివిటీలై వారిదైన శక్తి మేరకు స్పందిస్తున్నారు. వెలుగులు పంచుతున్నారు..

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం
కొత్తమేడెపెల్లి ఆదివాసీ గూడెం పై ప్రత్యేక కధనం..
చుంచు రామకృష్ణ వివరాలు ఆయన
అంతర్ మదనాన్ని అనుసరించి ఈ కధనం సాగుతోంది...”

**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ ఏప్రిల్ 6**
ఛత్తీస్గఢ్ నరమేధంతో భయబ్రాంతులకు గురై, సారవంతమైన భూములను, బంధువులను, కొలిచే దేవతలను వదులుకుని , బ్రతుకు దెరువు కోసం , కొత్త మేడేపల్లి లో గత 25 సంవత్సరాలుగా స్థిర నివాసం ఉంటున్న వారికి కనీస మౌలిక సదుపాయాలు లేక పోగా, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు విద్యా బుద్ధులు కూడా తమ పిల్లలకు కూడా అందడం లేదనే బాధలో జీవిస్తుండగా, ఒక స్వచ్ఛంధ సంస్థ ద్వారా, ఈ ఆదివాసీ గుడేన్ని 4 ఏళ్ల కింద సందర్శించిన వ్యక్తులలో ఒకరైన శ్రీమతి కె.విజయలక్ష్మి మేడం , వృత్తి రీత్యా ఖమ్మం పట్టణ జూనియర్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు తీవ్ర మనోవేదనకు గురై, ఇంకా %వ% దేశంలో, నా ప్రాంతంలోని ఆదివాసీ పిల్లలు ప్రాథమిక విద్యకు కూడా నోచుకుపోతున్నారే అని ఆలోచించడమే కాకుండా, తన కష్టార్జితంతో వస్తున్న వేతనం నుండి ఒక ఉపాధ్యాయున్ని నియమించడమే కాకుండా, పిల్లలకు కావలసిన పుస్తకాలు, బట్టలు, కుర్చీలు సమకూర్చి గత 3 సంవత్సరాలుగా నిర్వహించడం అభినందనీయం. వీరి పిలుపుతో శ్రీ రామ నవమి సందర్భంగా ఈ మధ్యనే మాయాబజార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా రిటైరైన మనలో మనిషి గా పేరు సంపాదించిన కె ఎస్ రామారావు నేను సైతం అని వారి జూనియర్ లెక్చరర్లను వెన్ను తడుతూ ఈ గూడెన్ని సందర్శించడమే కాకుండా తన బాధ్యతగా ఈ నాటి కలెక్టర్ దృష్టికి, గతంలో స్వయంగా పర్యటించిన శ్రీ ఆర్వి కర్ణన్ గారికి సమస్యను తీసుకెళతానని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాస్ 9 తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ మాట్లాడుతూ, ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల ప్రజలు భారత రాజ్యాంగం ప్రకారం 5 వ షెడ్యూల్ భూభాగంలోని అన్ని ప్రాంతాల్లో ( నేటి రాష్ట్రాల్లో)సంచరించే హక్కు కలిగి ఉన్నారని, వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వాలదని, రాష్ట్ర గవర్నర్ గారు కూడా వీరి అబివృద్ధి కోసం తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. వీరికి ఆధార్, రేషన్,ఓటరు కార్డులను ఇచ్చే అధికారులు, పాలకులు ఎందుకు కుల ధృవీకరణ పత్రం ఇవ్వడం లేదని, పక్క రాష్ట్రాల్లో బీసీ, ఓసీ లుగా గుర్తింపు పొందిన వారికి మాత్రం ఎస్టీ, సర్టిఫికేట్ ఇచ్చి అన్ని రంగాల్లో ముందుకు తీసుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ మేడే పల్లి ప్రాంతమే కాదు రాష్ట్రంలో దాదాపు 400 పైచిలుకు గూడెల్లో ఇటువంటి సమస్యలే ఉన్నాయని, ఎలక్షన్ లు వచ్చినప్పుడు హామీలు ఇచ్చే నాయకులు, పార్టీలు ఈ సమస్యలు పరిష్కరించకుండా ఉండటంతో,ఈ విషయాన్ని అనేక సార్లు రాష్ట్ర, కేంద్ర పాలకులకు,ఉన్నత అధికారులకు కూడా వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదని, గట్టిగా అడిగితే మావోయిస్ట్ ముద్ర వేసి గుట్టల్లో చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు, మేధావులు, పాత్రికేయులు,పాలకులు వీరి సమస్యను పరిష్కరించాలని తద్వారా మద్యభారతంలో ఉన్న సమస్య భూస్థాపితం అవుతుందన్నారు.









# పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

**లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామరాజు**




**తొలిసమయం, శంషాబాద్ ఏప్రిల్ 06 :**
గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామరాజు అన్నారు. శ్రీ రామనవమి సందర్భంగా శంషాబాద్ సమీపంలోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎండి రామరాజు మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఉచిత హెల్త్ చెకప్ క్యాంపును ఏర్పాటు చేశామని చెప్పారు. ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా వచ్చిన భక్తులందరూ లిమ్స్ హాస్పిటల్ యజమాన్యం చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. అంతే కాకుండా ఉచితంగా వైద్యం చేస్తూ ఎంతోమంది పేద హృదయాలలో నిమ్స్ హాస్పిటల్ కి ప్రముఖ స్థానం ఉందని అక్కడ వచ్చిన భక్తులందరూ లిమ్స్ హాస్పిటల్ యజమాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్మిత, తదితరులు పాల్గొన్నారు.

## రాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలి



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 6**
వరంగల్ శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామునికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి అశేషంగా హాజరైన భక్తుల మధ్య కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సురేఖ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు. శ్రీరాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**రాష్ట దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 6**



వరంగల్ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మీడియాకి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరపాలని అధికారులను ఆదేశించారు. “శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందనీ మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ పండుగ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణతో మనలో ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. “ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని సురేఖ ఆకాంక్షించారు. గోదావరి నదీ తీరాన సీతాసమేతంగా కొలువై ఉన్న శ్రీరాముని ఆలయం భద్రాచలం, ‘దక్షిణ అయోధ్య’గా పేరుగాంచిందని, అలాంటి మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండటం నిజంగా మన అదృష్టమన్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామనవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణ మహోత్సవం

**రామనామ స్మరణం మారు మోగిన వెలుకట్టే గ్రామం**



**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 6**
తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామంలో శ్రీరామ సందర్భంగా రాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఈ కళ్యాణంలో స్వామివారికి ఎదురు కోళ్లు విశ్వసేన ఆరాధన పాదప్రక్షాళనం మధుపర్కం నూతన వస్త్రధారణ సుముహూర్తం మాంగల్య ధారణ ముత్యాల తలంబ్రాలు తో అత్యంత వైభవంగా స్థానిక అర్చకులు తొర్రూర్ మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు కోమాండ్ల దామోదర్ రావు కిరణ్ రాజు కుమారు రఘువీర్లు సంతోష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

**తొలిసమయం, కొత్తూరు ఏప్రిల్ 06:**




శ్రీ రామనవమి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## అత్యంత వైభవంగా నల్లెల్లగ్రామంలో సీతారామ కళ్యాణ మహోత్సవం

**కళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజలు పాల్గొన్న కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్ శకుంతల దంపతులు**





**తొలి సమయం, కురవి మార్చి 6:**
కురవి మండలం నల్లల్ల గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీరామనవమింది పురస్కరించుకొని సీతారామ కళ్యాణ మహోత్సవం జరిగింది. కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ శకుంతల దంపతులు, శ్రీరాముల వారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నల్లెల్ల గ్రామ ప్రజలు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వర్తించారు, అంబటి వీరభద్ర గౌడ్ శకుంతల దంపతుల మార్గదర్శకత్వంలో జరిగిన శ్రీరామ కళ్యాణ మహోత్సవం విజయవంతం అయ్యింది. అనంతరం వారు గ్రామ ప్రజలకు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి మల్లయ్య,మార్కెట్ డైరెక్టర్ ఆవుల కందయ్య, బండి ఉప్పలయ్య, తోట నారా బండి వీరేష్ బండి సుధాకర్ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు

## శ్రీరామనవమి సందర్భంగా రామ సహాయం సురేందర్ రెడ్డిని కలిసిన డోర్నకల్ శాసనసభ్యుడు



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 6**
శ్రీరామనవమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డిని డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దంతాలపల్లి మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, దుండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**బేడ బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో**

## సీతారాముల కళ్యాణ మహోత్సవం



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 6**
దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో బేడ బుడిగ జంగాల సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా శివాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గౌడ్ పాల్గొని మహా అన్న దాన ప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల నాయకులు దుండి వెంకటేశ్వర్లు. సంపెట ఆశోక్. ఉమగాని రామన్న. పంజ అనిల్ జెటంగీ గణేష్. ఆలయ కమిటీ సభ్యులు నరుకుటి సదా. నరుకుటి పరుశురాం. మాదేని వెంకటేశ్వర్లు. నరుకుటి మనోజ్.సాయి. నవీన్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం వల్మీడి రాములోరి కళ్యాణం

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**హాజరైన నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**మహా అన్నదానం చేసిన హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్**

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**



**తొలి సమయం పాలకుర్తి(వల్మీడి), ఏప్రిల్ 6**
వాల్మీకి నడియాడిన నేల వల్మీడి(వాల్మీకి పురం) గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. స్వామి వారి కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి హాజరు పట్టు వస్త్రాలు సమర్పించారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మీడికి భక్తులు పోటెత్తారు. దేవాలయ క్యూలైన్లలో వేలాది మంది భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 10 వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... కళ్యాణానికి వచ్చిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మీడిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా పాడి పంటలు బాగా పండి, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిని**

## కలిసిన పద్మశాలి సంఘం నాయకులు



**తొలి సమయం కొడకండ్ల ఏప్రిల్ 6**
ఈరోజు కొడకండ్ల మండల కేంద్రంలో పద్మా శాలి సంఘం ఎన్నికలు నిర్వహించగా, ఈఎన్నికల్లో పసునూరి నవీన్ పై మసురం, రవిందర్ ఘనవిజయం సాధించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగెలుపుకు.సహకరించిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి మరియు ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో, కొడకండ్ల మండల కేంద్రంలో టెక్స్ టైల్ పార్క్, పనులను మొదలు,పెడతామనీ,సంఘ అభివృద్ధి కోరకు కృషి చేస్తానని అన్నారు మరియు, పద్మా శాలి సంఘ సభ్యులకు, నాగేలుపుకు, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు, పద్మాశాలి సంఘం సభ్యులు పసునూరి మధుసూదన్, వనం మొహన్,మసురం రవిందర్ మసురం, మొహన్, మసరం మనోహర్, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 6**
శ్రీ రామ నవమి సందర్భంగా నేడు హన్మకొండ 49వ డివిజన్ రెవిన్యూ కాలని లోని రామాలయంలో జరిగిన నిమి వంశోద్ధవులు, మిథిలా నగరాధిపతి శ్రీశ్రీశ్రీజనక మహారాజు, పుత్రి యగు ఛి.ల.సౌ సీతమాహాలక్ష్మి – రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు గారి జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి వారి కళ్యా ణ మహోత్సవంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి, నాగపరి కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం ఒక మహాగ్రంథం

**వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్**

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 6**



వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని పలు దేవాలయాలలో కళ్యాణ మహోత్సవాలకు హాజరైన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీరాముని జీవితం ఒక మహాగ్రంథం ప్రతి కార్యంలో ధర్మాన్ని ముందుపెట్టిన, ప్రతి మాటలో సత్యాన్ని పలికిన, ప్రతి ఆలోచనలో శాంతిని ఆశించిన జీవితం. శ్రీరాముడు రాజ్యాన్ని వదిలాడు, అడవికి వెళ్లాడు–కానీ తన ధర్మాన్ని మాత్రం ఎప్పటికీ విడవలేదు. ఆయన జీవిత గాథలో ఉన్న ప్రతి ఘట్టం మన జీవితానికి మార్గదర్శకమైన శ్రద్ధాపథం. మనం కూడా ప్రతి రోజు మనలోని శత్రువులను–అహంకారాన్ని, అసూయను, కోపాన్ని–జయించాలి. శ్రీరాముని ఆశీస్సులతో వరంగల్ నగర ప్రజలు అందరూ ఆయురారోగ్యాలు, శాంతి మరియు ఆనందం కలగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఊరూరా సీతారాముల కళ్యాణం

**భక్తితన్మయత్వంతో కళ్యాణం వీక్షించిన ప్రజలు**

**తళంబ్రాలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు**



తొలిసమయం కొత్తగూడ ప్రతినిధి ఏజాజ్ అలీ ఏప్రిల్ 06 /
శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఊరూరా శ్రీ సీతారామంచంద్రుల, కళ్యాణమహోత్సవం జరిగింది. గ్రామాల్లోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో వైభవంగాకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించిభక్తి తన్మయత్వంలో మునిగిపోయారు.కళ్యాణమహోత్సవం అనంత రం ఆలయాలవద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడ మండలంలోని పోగుల్లపల్లి గ్రామంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామస్తులు, దేసు వెంకటేశ్వర్లు – శైలజ, దేసు శ్రీనివాస్– ప్రవళిక స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాల బియ్యం, శంకర భక్తుల పుణ్యమూర్తి – పద్మ దంపతులు పుస్తె మెట్టెలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు పొడిశెట్టి భాను ప్రసాద్ శాస్త్రి వేదమంత్రాల నడుమ కళ్యాణతంతును నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు బెల్లం పానకం, ప్రసాదం అందజేశారు. అనంతరం రామాలయం వద్ద భక్తులకు, దేసు వెంకటేశ్వర్లు శైలజ, దేసు శ్రీనివాస్ ప్రవళిక దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ రాజబోయిన మల్లయ్య, వైస్ చైర్మన్, కొమ్మనబోయిన మల్లయ్య, కార్యదర్శి దేగల భద్రయ్య, కోశాధికారి పడాల నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్తరయ్య, రాజయ్య, సదయ్య, అశోక్, సమ్మయ్య, వెంకట నారాయణ, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101